समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्ची-682036, भारत

The Marine Products Export Development Authority
(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India

फोन Phone: 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स Fax: 91-484-2313361
E-mail: ho@mpeda.gov.in
Website: www.mpeda.com

ప్రెస్ రిలీజ్

**విజయవాడలో భారతదేశపు తొలి ఆక్వా రైతుల కాల్ సెంటర్‌ని ప్రారంభించిన ఎంపీఈడీఏ.**

*టోల్-ఫ్రీ నంబర్ 1800-425-4648 పై ఆక్వా రైతులు సహాయం కోసం 24 X 7 కాల్ చేయవచ్చు.*

**విజయవాడ, డిసెంబర్ 16:** తొలి విలక్షణమైన చొరవగా, ద మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ అథారిటీ (ఎంపీఈడీఏ) ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలో ఆక్వా రైతులు కోసం బహు భాషల కాల్ సెంటర్‌ని ఆరంభించింది. కాల్ సెంటర్ సాంకేతిక సమస్యల్ని పరిష్కరిస్తుంది మరియు ఇరవై నాలుగు గంటలు ఈ రంగంలో నిపుణులు ద్వారా సమర్థవంతమైన సాగు పద్ధతులు గురించి వారికి అవగాహన కలిగిస్తుంది.

తమ సమస్యల్ని పరిష్కరించడానికి అనుభవజ్ఞులైన నిపుణులు ద్వారా సలహా కోరడానికి మరియు ఉత్పత్తిని పెంచడానికి బెస్ట్ మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ (బీఎంపీలు) అనుసరించడానికి మరియు ఉత్పత్తి నాణ్యతను నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతులకు ఇది సహాయపడుతుందని మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాల్ సెంటర్‌ని ఆరంభిస్తూ ఎంపీఈడీఏ ఛైర్మన్ శ్రీ కేఎస్ శ్రీనివాస్ అన్నారు.

'తమ సాంకేతిక సమస్యల్ని నిపుణులు నుండి నివృత్తి చేసుకోవడానికి విజయవాడలో ఐవీఆర్ఎస్ ( ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) సదుపాయంతో స్థాపించబడిన 1800-425-4648 టోల్-ఫ్రీ నంబర్‌ని ఉపయోగించవలసిందిగా మరియు నకిలీల చేతుల్లో మోసపోవద్దని నేను ఆక్వా రైతుల్ని అభ్యర్థిస్తున్నాను. ఎంపీఈడీఏ క్షేత్ర కార్యాలయాలు అందించే వివిధ మద్దతు స్కీంలు గురించి సమాచారాన్ని తెలుసుకోవడంలో కూడా ఇది వారికి సహాయపడుతుంది', అని కూడా ఆయన అన్నారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతి విభాగంలో 60 శాతంకి పైగా తోడ్పాటుని అందించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా రైతులకు సేవలు అందించే ప్రాథమిక లక్ష్యంతో కాల్ సెంటర్ ఏర్పాటైంది. ఇది హిందీ, ఇంగ్లిష్‌లలో కూడా కాల్స్‌ని నిర్వహిస్తుంది.

భారతదేశం గత ఏడాది 7,47,111 ఎంటీ రొయ్యల్ని ఉత్పత్తి చేయగా వీటిలో నుండి కేవలం ఆంధ్రప్రదేశ్ నుండి 52,000కి పైగా రొయ్యల పొలాలు 75,000 హెక్టార్ల నీటి వైశాల్యంలో ఉన్నాయి.

‘ ఈ సందర్భంలో గమనించినప్పుడు, రాష్ట్రంలో కాల్ సెంటర్‌కి విస్తృతమైన ప్రాధాన్యత కనిపిస్తోందని’ ఎంపీఈడీఏ ఛైర్మన్ అన్నారు. ‘ సాధ్యమైనంత సహాయాన్ని రైతులకు అందచేయడం ద్వారా దేశంలో సముద్ర ఆహారం ఎగుమతుల్ని పెంచడానికి చొరవల్ని చేపట్టడంలోఎంపీఈడీఏ ప్రథమ స్థానంలో ఉందని వాస్తవాన్ని కూడా ఇది తెలియచేస్తోంది’.

ఎంపీఈడీఏ డైరక్టర్ డాక్టర్. కార్తికేయన్ తన ఆహ్వాన ప్రసంగంలో ఇలా అన్నారు, ’ చిన్న తరహా ఆక్వా రైతులు సక్రమమైన మార్గదర్శకత్వం మరియు సాంకేతిక మద్దతుని పొందడంలో ముఖ్యంగా సాగు చేసే సమయంలో సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. ’ ఇది రైతులు అనుభవం లేని కన్సల్టెంట్స్ మరియు చిన్న ఆక్వా కల్చర్ పొలాలు పై ఎక్కువగా నియంత్రణ కలిగి ఉన్న ఫీడ్/ఇన్‌పుట్ సప్లైయర్స్ నుండి సలహా కోరేలా చేస్తోంది. ఇది తరచూ పంటలు పాడవడానికి మరియు నాణ్యతా సమస్యలు కలగడానికి దారితీస్తోంది’, అని ఆయన అన్నారు.

రోజూవారీ సాగు కార్యకలాపాల సమస్యల్ని పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా కల్చర్ రైతులకు కాల్ సెంటర్ సహాయం చేస్తుంది మరియు సమర్థవంతంగా వినియోగించదగిన ఉపయోగకరమైన ఆక్వా-కల్చర్ సంబంధిత సమాచారాన్ని కేటాయిస్తుంది’, అని ఆయన అన్నారు.

ఎంపీఈడీఏ చేపట్టిన ఈ విలక్షణమైన చొరవని ప్రశంశిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్య విభాగం కమిషనర్ శ్రీ కన్న బాబు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

కాల్ సెంటర్ అందచేసే సేవలు రైతులు తమ పంటల్ని మెరుగైన విధానంలో నిర్వహించడానికి మరియు ప్రధాన మంత్రి ప్రకటించిన ఆత్మ నిర్భర్ భారత్ పథకానికి ప్రేరణ కలిగించడంలో సహాయం చేస్తుందని డాక్టర్ యు. జోగి ఆనంద వర్మ, ఎంపీఈడీఏ సభ్యుడు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసారు.

శ్రీ బాలసుబ్రమణియన్ వీ, జనరల్ సెక్రటరీ, ప్రాన్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ (NaCSA ) సభ్యులు, ఇతర భాగస్వాములు కూడా దూరంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ కే. శివరాజన్, డిప్యూటీ డైరక్టర్ ఎంపీఈడీఏ రీజనల్ డివిజన్, విజయవాడ, కృతజ్ఞతలు తెలిపారు.